

అభివృద్ధి పనుల్లో నిధుల దుర్వినియోగం

కలెక్టర్‌కు కాశీంనగర్ గ్రామస్థుడి ఫిర్యాదు

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 09(సాక్ష్యం): గ్రామ అభివృద్ధి పనులు, రక్షిత మంచినీటి పథకం నిధుల వినియోగంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వనపర్తి మండలం కాశీంనగర్ గ్రామానికి చెందిన రేవల్లి రాములు సోమవారం ప్రజావాణిలో జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ భీమ్యా నాయక్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామంలో పనులు తక్కువగా చేసినప్పటికీ అధిక మొత్తంలో బిల్లులు చూపించి నిధులు డ్రా చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవల రూ.1,02,854 నిధులు డ్రా చేయడంతోపాటు బస్టాండ్ సమీపంలో, తండాలో గుంతల రోడ్లకు మట్టి వేసినట్లు చూపించారని తెలిపారు. రక్షిత మంచినీటి పథకం నిధులతోపాటు నిబంధనలకు విరుద్ధంగా మతపరమైన నిర్మాణానికి కూడా ప్రభుత్వ నిధులు వినియోగించినట్లు ఆరోపించారు. పనుల కొలతలు, బిల్లులు, చెల్లింపులపై సమగ్ర విచారణ జరిపించి, అవకతవకలు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

108 అమావాస్యల పాటు అన్నప్రసాద వితరణకు సాహితీ రాము సంకల్పం

సంగారెడ్డి సాక్ష్యం జిల్లా ప్రతినిధి (నవంబర్ 09): సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లిలో ఉన్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో 108 అమావాస్యల పాటు భక్తులకు అన్నప్రసాద వితరణ చేయాలని సాహితీ హాస్పిటల్ అధినేత రాము సంకల్పించారు. ఈ సంకల్పంలో భాగంగా ప్రతి అమావాస్య రోజున భక్తులకు అన్నప్రసాదం అందిస్తున్నారు.





సోమవారం ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకం, అన్నపూజ నిర్వహించారు. ఆంజనేయస్వామికి చందనోత్సవం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. భక్తులకు అన్నదానం చేయాలనే సంకల్పంతో 108 అమావాస్యల పాటు ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు సాహితీ రాము తెలిపారు.



సంగారెడ్డి పట్టణం, రామ్ నగర్‌లోని తన ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్న జగ్గారెడ్డి

దీపావళి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించిన జగ్గారెడ్డి



సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు,తెలుగు రాష్ట్రాల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గారెడ్డి

సంగారెడ్డి సాక్ష్యం జిల్లా ప్రతినిధి (నవంబర్ 09): సంగారెడ్డి పట్టణంలోని రామ్‌నగర్‌లో జగ్గారెడ్డి తన స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి జరుపుకున్నారు. సతీమణి నిర్మల జగ్గారెడ్డి, కుమార్తె జయా రెడ్డితో కలిసి ఇంట్లో దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు జగ్గారెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

జిల్లా అదనపు కలెక్టర్లు సంగీత, పాండు.

ప్రజావాణిలో 32 దరఖాస్తుల స్వీకరణ.

సంగారెడ్డి సాక్ష్యం జిల్లా ప్రతినిధి(నవంబర్ 09): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే అర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పాండు ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు



కలెక్టర్లు సంగీత, పాండు ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులు, దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి ద్వారా సమర్పించే ప్రతి దరఖాస్తుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ



వహించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 32 దరఖాస్తులు అందాయి. వీటిలో సంగారెడ్డి డివిజన్ 9, నారాయణఖేడ్ 1, జహీరాబాద్ 1, సంగారెడ్డి కలెక్టరేట్‌లో 21 దరఖాస్తులు స్వీకరించారు. ఆందోల్ డివిజన్ నుండి ఎలాంటి వినతులు అందలేదు.

కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ జానకిరెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు అఖిలేష్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలితాదేవి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వసంతకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెకుముకి గోడ పత్రిక ఆవిష్కరణ

సంగారెడ్డి సాక్ష్యం జిల్లా ప్రతినిధి (నవంబర్ 09): జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు ఈసారి నవంబర్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్నామని సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జి. బాలయ్య అన్నారు. ఈ సందర్భంగా చెకుముకి సైన్స్ సంబరాల గోడ పత్రికను తూర్పు జగ్గారెడ్డి గారి చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం జగ్గారెడ్డి, మాట్లాడుతూ చెకుముకి సైన్సు పరీక్ష ద్వారా విద్యార్థులలో సైన్స్ పట్ల మరింత అవగాహన ఏర్పడుతుందని అన్నారు. సైన్స్ కు సంబంధించిన ఆవిష్కరణలు, ప్రయోగాలు, వాటి ఉపయోగాల గురించి శాస్త్రీయ అంశాలపై ప్రశ్నలు ఉంటాయి అని.ప్రజల్లో మూఢనమ్మకాలపై కళ ప్రదర్శనలు ఇవ్వడంద్వారాల్లో, విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభిరుచిని అందించడంలో, జన విజ్ఞాన వేదిక కృషిని అభినందించారు. ఈ పరీక్షలు పాఠశాల స్థాయిలో ఎనిమిది, తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులు అందరూ వ్రాయవచ్చు. పాఠశాల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు మండల స్థాయి పరీక్షలు రాయడానికి



అర్హులు. మండల స్థాయి లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు జిల్లా స్థాయి లో పరీక్ష వ్రాయడానికి అర్హులు. జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి చెకుముకి పరీక్షకు అర్హులని, తెలుగు ఇంగ్లీషు మాధ్యమాలను ప్రత్యేకంగా పరీక్ష నిర్వహించబడుతుందని జిల్లా ప్రధానకార్యదర్శి బి. సాయి తేజ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్,జిల్లా కోశాధికారి ప్రశాంత్,జిల్లా కార్యదర్శి జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బూర్గుల గ్రామంలో ఇందిరమ్మ ఇంట దీపాల కాంతులు

ప్రభుత్వ పిలుపునకు సాక్ష్యం రిపోర్టర్ శివకుమార్ స్పందన!

షాద్ నగర్ నవంబర్ 09 (సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల డిజిటల్ గుర్తింపు మరియు ధృవీకరణ ప్రక్రియ ఫరూఖ్‌నగర్ మండలంలో వేగంగా పుంజుకుంది. ఇందులో భాగంగా లబ్ధిదారులు తమ ఇందిరమ్మ ఇళ్లలో దీపాలు వెలిగించి, ఆ వెలుగుల కాంతుల మధ్య ఉన్న ఇంటి చిత్రాలను అధికారిక మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రభుత్వ పిలుపునకు షాద్‌నగర్ సాక్ష్యం రిపోర్టర్ శివకుమార్ అద్భుతంగా స్పందించి, తన బాధ్యతను చాటుకున్నారు. ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల గ్రామానికి సాక్ష్యం రిపోర్టర్ శివకుమార్ స్వగృహం ఇందిరమ్మ ఇల్లే కావడంతో, ఆయన ప్రభుత్వ నిబంధనలను తూచా తప్పకుండా పాటించారు. సమాజంలో నిత్యం వార్తలను సేకరిస్తూ ప్రజా సమస్యలపై పోరాడే జర్నలిస్ట్, ప్రభుత్వ పిలుపు వచ్చిన వెంటనే ఒక బాధ్యతాయుతమైన పౌరుడిగా, లబ్ధిదారుడిగా ముందుకొచ్చారు. తన కుటుంబ సభ్యులతో కలిసి ఇల్లంతా ప్రమిదలను అందంగా అలంకరించి, దీపాలను వెలిగించారు. దీంతో శివకుమార్ నివాసం దీపాల కాంతులతో దేదీప్యమానంగా వెలిగిపోయింది. అనంతరం ఆ దీపాల వెలుగుల మధ్య ఉన్న తన



ఇందిరమ్మ ఇంటి చిత్రాలను ప్రభుత్వం సూచించిన అధికారిక యాప్‌లో విజయవంతంగా అప్‌లోడ్ చేశారు. కేవలం వార్తలు రాయడమే కాకుండా, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో తానే స్వయంగా భాగస్వామ్యం కావడం ద్వారా శివకుమార్ స్థానికంగా పెద్ద ఎత్తున ప్రశంసలు అందుకుంటున్నారు. బూర్గుల గ్రామంలో శివకుమార్ చేసిన ఈ పని మిగతా లబ్ధిదారుల్లో ఒక కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా సాక్ష్యం రిపోర్టర్ శివకుమార్ మాట్లాడుతూ.. "నిరుపేదల సొంతింటి కలను నిజం చేసిన ఇందిరమ్మ ఇళ్లు ఎందరో జీవితాల్లో శాశ్వత వెలుగులు నింపాయి. ప్రభుత్వం చేపట్టిన ఈ డిజిటల్ గుర్తింపు ప్రక్రియ లబ్ధిదారుల భద్రతకు, పథకం పారదర్శకతకు ఎంతో దోహదపడుతుంది. ప్రభుత్వం పిలుపునిచ్చిన విధంగా ఫరూఖ్‌నగర్ మండలం మరియు బూర్గుల గ్రామ వ్యాప్తంగా ఉన్న ప్రతి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడు తమ ఇళ్లలో దీపాలు వెలిగించి, వెంటనే యాప్‌లో ఫోటోలను అప్‌లోడ్ చేసి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు. ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల గ్రామానికి చెందిన జర్నలిస్ట్ శివకుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇంట దీపాలు వెలిగించి ప్రభుత్వ డిజిటల్ గుర్తింపు యాప్‌లో ఫోటోలు అప్‌లోడ్ చేశారు. విజయ లక్ష్మి, మాధవి, శ్రీహరి, జానకి, ఘనిశ్రీ, క్రిష్ణ ప్రియ, సర్వజ్ఞలతో కూడిన శివకుమార్ కుటుంబం ఆదర్శవంతంగా స్పందించి మిగతా లబ్ధిదారులకు స్ఫూర్తిగా నిలిచింది.

భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి సాక్ష్యం జిల్లా ప్రతినిధి (నవంబర్ 09): దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ హైదరాబాద్‌లోని చారిత్రక శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.





చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రజల్లో సంతోషం, ఐక్యత, సోదరభావాన్ని మరింత పెంపొందించాలని పేర్కొన్నారు. సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు జైపాల్ రెడ్డి, మల్లేశం , గోవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



పండగపూట కూడా ధర్నాలో పాల్గొన్న సంగారెడ్డి ఎన్‌హెచ్ఎం సిబ్బంది

27వ రోజుకు చేరిన సమ్మె

సంగారెడ్డి సాక్ష్యం జిల్లా ప్రతినిధి (నవంబర్ 09): మాకు బాణసంచా వద్దు... మా బతుకుల్లో భరోసా కావాలి. తాత్కాలిక హామీలు వద్దు... శాశ్వత ఉద్యోగ భద్రత కావాలి. ఈ దీపావళికి మా చేతుల్లో దీపాలు లేవు... మా కళ్లలో ఆశలు, గుండెల్లో ఆవేదన, చేతుల్లో న్యాయమైన హక్కుల కోసం పోరాటం మాత్రమే ఉన్నాయని సంగారెడ్డి జిల్లా ఎన్ హెచ్ ఎం, జేఏసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నీలి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ హెచ్ ఎం జేఏసీ నాయకులు ఆరిఫ్, రాము, తేజ, విజయలక్ష్మి, భాగ్య, నీలి శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు

మాజీ మంత్రి హరీశ్ రావును మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి సాక్ష్యం జిల్లా ప్రతినిధి (నవంబర్ 09): మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తన్నీరు హరీశ్ రావు ను సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపూర్



శివకుమార్, జైపాల్ రెడ్డి, మల్లేశం మర్యాదపూర్వకంగా కలిశారు. దీపావళి పండుగను పురస్కరించుకుని ఆయనకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు గారికి దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజలందరి జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి, శ్రేయస్సు కలగాలని ఆకాంక్షించారు.

గౌరవనీయ ప్రిన్సిపల్ జిల్లా కోర్టు వారి సమక్షమున
తూత్తుకుడి
Unregister O.S. No. of 2025
లో
I.A. No. 1 of 2025
శ్రీ రాహుల్ భండారి అతని పవర్ ఆఫ్ అటార్నీ శ్రీ ఎల్. రాజా ద్వారా ...పిటిషనర్ / వాది
కు మరియు
1. మెసర్స్ వైనతేయ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, దాని సి.ఇ.ఓ, సమాచిత కార్యాలయం: ప్లాట్ నెం. 4, సాఫ్ట్‌వేర్ యూనిట్స్ లేఅవుట్, హైటెక్ సిటీ, మాదాపూర్, హైదరాబాద్ - 500 081.
2. శ్రీ సి. తిరుమలైరాజు, అధీకృత సంతకదారుడు/ వైస్ ప్రెసిడెంట్, మెసర్స్ వైనతేయ పవర్ ప్రైవేట్ లిమిటెడ్. హైదరాబాద్ - 500 081.
...ప్రతివాదులు/ప్రతివాది నెం. 1 & 2
నోటీసు
పై తెలిపిన నంబరుతో గల పిటీషను రిజిస్ట్రేషన్ నెం. 627/2011, తేది: 18.02.2011తో ఉమ్మడి ఒప్పందం చేసుకొని అలస్యము అయినందున రద్దు చేసిన స్యూట్‌లో కండోన్ పిటీషన్ దాఖలు చేసినందున దానిని మీ హాజరు మరియు ప్రతినిధ్యం కొరకు ప్రిన్సిపల్ జిల్లా కోర్టు, టూటికోరన్, తమిళనాడు వారు 19.11.2026 కి వాయిదా వేసినారు. సదరు తేదిన ఉ. 10.00 గంటలకు వ్యక్తిగతముగా లేదా న్యాయవాది ద్వారా హాజరై కేసుపై జవాబు ఇవ్వవలసిందిగా కోరుతూ విఫలమైనచో కేసును ఏకపక్షముగా నిర్ణయించెదరు.
//ఆదేశానుసారం//
శ్రీమతి వి. నీలవేని, ఎం.ఎ.బి.ఎల్.,
అడ్వకేట్/నోటరీ
వివిఎన్ లా ఆఫీస్,
106బి/35, మిల్లర్‌పురం,
తూత్తుకుడి-628008, తమిళనాడు
సెల్: 94433-35699
23.10.2026
తూత్తుకుడి

నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్)
రిజిస్టర్డ్ కార్యాలయం: ఎ1, 6వ అంతస్తు, ట్రేడ్ స్టార్, అంధేరి కుర్లా రోడ్డు, జె.బి నగర్, అంధేరి (తూర్పు), ముంబయి-400059.
NIWAS HOUSING FINANCE
స్వాధీనతా ప్రకటన (రూల్ 8 (1) మరియు (2))

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (యాక్ట్), 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని (రూల్ 3)తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ తెలిపిన సెక్యూర్డ్ క్రెడిటర్ అధీకృత అధికారి వారి చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం నోటీసులో తెలిపిన మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)ను కోరడమైనది.
కాని రుణగ్రహీత(లు) బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు యాక్ట్‌లోని సెక్షన్ 13లోని ఉప సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు NHFL యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని ఒక్కొక్క ఎదురుగా తెలిపిన తేదిన స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని సదుపాయములను వినియోగించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలకు కోరడమైనది.
దావాత్ ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపరాదనియు ఒకవేళ జరిపినట్లయితే దిగువ తెలిపిన మొత్తానికి మరియు దానిపై వడ్డీ చార్జీలకు సంబంధించి NHFL వారి చార్జ్‌కు లోబడి ఉండును.

రుణ ఖాతా నంబరు	రుణగ్రహీత(లు) & ఆస్తి వివరములు	మొత్తం & డిమాండ్ నోటీసు తేది	స్వాధీనత తేది	స్వాధీనత స్థితి
LNKURLAP-12220027514	1. ప్రదీప్ కుమార్ రెడ్డి గంగాల (రుణగ్రహీత) 2. జ్యోతి గంగాల (సహ-రుణగ్రహీత)	రూ. 8,84,972/- (రూపాయలు ఎనిమిది లక్షల ఎనభై నాలుగు వేల తొమ్మిది వందల డెబ్బై రెండు మాత్రమే) తేది: 13-మార్చ్-2026	05-నవంబర్-2026	భౌతిక స్వాధీనత

ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, జోగులాంబ గద్వాల్ జిల్లా, సింధనూర్ వద్ద 88.8 చ.గ.లు లేదా 799 చ.అ.ల విస్తీర్ణము. జోగులాంబ గద్వాల్-509127, ఇళ్లు, సింధనూర్, వార్డు నెం. 1, ఇంటి నెం. 1-43 గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: హనుమంత రెడ్డి యొక్క ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: సురేంద్ర స్వామి యొక్క ఇల్లు

తేది: 10-11-2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశము: జోగులాంబ, గద్వాల్ జిల్లా, తెలంగాణ నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రజావాణి ఫిర్యాదులు అధికారులు సత్వరమే పరిష్కరించాలి

ఫిర్యాదులు అధికారుల వద్ద పెండింగ్‌లో పెట్టుకోవద్దు

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భీమ్యా నాయక్

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 09(సాక్ష్యం): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భీమ్యా నాయక్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు, వినతి పత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులకు సూచనలు ఇస్తూ, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు పరిష్కరించి సమాచారాన్ని సంబంధిత ఫిర్యాదు దారునికి పంపించవలసి కాకుండా ఆన్లైన్ లో పెట్టాలని ఆదేశించారు.ఒకవేళ ఫిర్యాదులకు సంబంధించిన



అంశం తమ శాఖ పరిధిలో లేనిది అయితే సంబంధిత శాఖకు లేఖ రాస్తూ పంపించాలని తెలియజేశారు. పరిష్కరించలేని అంశం ఏదైనా ఉంటే పై అధికారులకు పంపించడం లేదా ఏ నిబంధన ప్రకారం పరిష్కారం చేయలేమో ఫిర్యాదు దారునికి తెలియజేయాలి తప్ప తమ వద్ద పెండింగ్‌లో పెట్టుకోవద్దని సూచించారు.

పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చి పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం సత్వరం పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో 18 దరఖాస్తులు వచ్చాయి.ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 01 దరఖాస్తులు వచ్చాయి.కార్యక్రమంలో డీ ఆర్ ఓ రామ్ రెడ్డి, జెడ్పీ సీఈవో యాదయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

बैंक ऑफ़ बड़ौदा
Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
రికవరీ విభాగం, ప్రాంతీయ కార్యాలయం - బెంగళూరు సెంట్రల్ 41/2, 5వ అంతస్తు, విజయ టవర్స్, ట్రినిటీ సర్కిల్ ఎం.జి. రోడ్డు, బెంగళూరు, కర్ణాటక - 560 001
ఈ-మెయిల్ : recovery.bangalorecentral@bankofbaroda.bank.in

వాహన ఈ-వేలం అమ్మకం

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, పార్టీలచే అమలు చేయబడిన హైపోథెకేషన్/రుణ ఒప్పందం క్రింద సంక్రమించిన అధికారాలను ఉపయోగించి, బ్యాంక్ క్రింద పేర్కొన్న హైపోథెకేటెడ్ మోటారు వాహనాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంది/ఇప్పు చేసింది. క్రింద పేర్కొన్న ఖాతా(లు)లో బకాయి వసూలు కోసం, వాహనం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితే ఉందో అది" అనే ప్రాతిపదికన అమ్మబడుతుంది. రుణగ్రహీత/లు/హామీదారు/లు/వాహనం/మొత్తం బకాయిలు/రిజర్వ్ ధర/ఈ-వేలం తేదీ & సమయం, EMD మరియు బిడ్ పెంపు మొత్తం వివరాలు క్రింద పేర్కొనబడ్డాయి.

క్ర.సం.	బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్, రుణగ్రహీత/లు, గ్యారంటర్ పేరు	అకౌంట్ నంబర్ మొత్తం బకాయిలు	వాహన తయారీ & మోడల్ ఆరటిక రిజిస్ట్రేషన్ నెం.	1. రిజర్వ్ ధర 2. ఇఎండి అమౌంట్ 3. బిడ్ పెంపుదల అమౌంట్	1. ఈ-వేలం తేదీ ఈ-వేలం సమయం - ప్రారంభ సమయం నుండి ముగింపు సమయం వరకు 2. బిడ్ సమర్పించడానికి చివరి తేదీ మరియు సమయం 3. వాహనం / డాక్యుమెంట్ తనిఖీ తేదీ మరియు సమయం
1	ఓవర్సీస్ బ్రాంచ్ శ్రీ పంకజ్ అగర్వాల్ & శ్రీమతి పింకీ అగర్వాల్	67630600000852 31-10-2026 నాటికి రూ. 26,61,105.04 (ఈ మొత్తం 31-10-2026 వరకు వడ్డీని : దానిపై మొత్తం బకాయిలు చెల్లించే తేదీ వరకు అదనపు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు వర్తిస్తాయి)	TATA HARRIER KA 03 NP 6587	రూ. 11,27,000/- రూ. 1,12,700/- రూ. 5,000/-	16.12.2026 మధ్యాహ్నం 02.00 గంటల నుండి సాయంత్రం 06.00 గంటల వరకు ఈ-వేలం ముగిసే సమయానికి ముందు అధీకృత అధికారి నుండి ముందస్తు అనుమతి పొంది, ఏదైనా పని దినం రోజున

విక్రయానికి సంబంధించిన నిబంధనలు మరియు షరతుల పూర్తి వివరాల కోసం, దయచేసి https://www.bankofbaroda.in మరియు https://baanknet.com అనే వెబ్‌సైట్‌లను సందర్శించండి. ఆసక్తి గల బిడ్డర్లు 080-24011568 / 080-22215295 అనే టెలిఫోన్ నంబర్ల ద్వారా సంప్రదించవచ్చు.
గమనిక: బిడ్డర్ విధించు మొత్తంతో పాటు, వర్తించే గూడ్స్ & సర్వీస్ ట్యాక్స్ (జిఎస్‌టి)ను కూడా బ్యాంకుకు చెల్లించాల్సి ఉంటుంది.
తేది: 07.11.2026 ప్రదేశం: బెంగళూరు సం/- చీఫ్ మేనేజర్